# ఘనంగా మర్రి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు





## - శుభాకాంక్షలు తెలిపిన రామచంద్రరావు, డాక్టర్ లక్ష్మణ్, దత్తాత్రేయ

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్:
బిజెపి సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. బేగంపేట్ లోని బిజెపి కార్యాలయంలో ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో రాష్ట్ర పార్టీ అగ్ర నేతలు, సనత్ నగర్ నియోజకవర్గం కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని ఆయన శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు యన్. రాంచందర్ రావు, రాజ్య సభ సభ్యులు డా. కె. లక్ష్మణ్, మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ జీ మరియు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన నాయకులు, కార్యకర్తలు బేగంపేట్‌లోని బిజెపి కార్యలయమునకు కు చేరుకొని మర్రి శశిధర్ రెడ్డికి జన్మదిన కలిసి శుభాకాంక్షలను తెలియజేసారు. మరి శశిధర్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యవంతంగా ఉంటూ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని ఆకాంక్షించారు.

### రియాజ్ అహ్మద్‌పై జక్కుల నారాయణ

# చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదు

### హెచ్ఎంఎస్ సభ్యత్వమే లేని నీకు హెచ్ఎంఎస్ నేత రియాజ్ అహ్మద్‌ని బహిష్కరించే హక్కు నీకు లేదు..

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్‌ని హెచ్ఎంఎస్ సభ్యత్వం లేని జక్కుల నారాయణ చేసిన ఆరోపణల్లో వాస్తవాలు లేవని తెలియజేస్తున్నాం. సభ్యతమే లేని జక్కుల నారాయణకు హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శిగా ఉన్న రియాజ్ అహ్మద్ గారిని బహిష్కరిస్తున్నట్టుగా ప్రకటన చేయడం ఆయన అవివేకానికి నిదర్శనం. చట్టబద్ధంగా హెచ్ఎంఎస్ అనుబంధ సింగరేణి మైనర్స్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కార్యవర్గ సమావేశం జరిగింది తిప్పారపు సారయ్య గారిని అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. తడకల దొంగతనం కేసులో డిస్మిస్ అయి హెచ్ఎంఎస్ చేసిన కృషి ఫలితంగా తిరిగి ఉద్యోగం పొందిన జక్కుల నారాయణ సంఘం కు ద్రోహం చేసే విధంగా కొంతమంది RFCL ఉద్యోగాల కుంభకోణంలో ఉన్న నాయకుల ఆదేశాల మేరకు, కొంతమంది ఆడిస్తున్న ఆటలో కీలుబొమ్మగా మారి జక్కుల నారాయణ ఈ విధంగా అవాకులు చవాకులు పేలుతున్నాడు. దీనిని కార్మిక వర్గం ఏమాత్రం కూడా స్వీకరించబోరని నారాయణ లాంటి అవగాహన లేని మాటలు నమ్మబోరని తెలియజేస్తున్నాం. ఇటీవల కాలంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు గౌరవనీయులు శ్రీమతి కవిత గారు హెచ్ఎంఎస్ తో కలిసి పోరాటం చేయడానికి ముందుకు వస్తున్న తరుణంలో జీర్ణించుకోలేని కార్మిక వ్యతిరేకులు ఈ విధంగా జక్కుల నారాయణతో మాట్లాడిస్తున్నట్టుగా స్పష్టంగా అర్థమవుతున్నది. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా, ఎవరు ఎన్ని ప్రయోగాలు పన్నినా హెచ్ఎంఎస్ ఎదుగుదలను అడ్డుకోలేదని, నిస్వార్థంగా నిజాయితీగా కార్మిక వర్గ పక్షపాతిగా హెచ్ఎంఎస్ పోరాటం ఎప్పుడు కొనసాగుతూ ఉంటుందని తెలియజేస్తున్నాము. అనేక నిర్బంధాలకు, అనేక ఒత్తిడిలను ఎదుర్కొని నిత్యం కార్మిక వర్గ గొంతుగా, కార్మిక వర్గ పక్షపాతిగా, కార్మిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న జె బి సి సి ఐ సభ్యులు, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు, సింగరేణి మైనర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ గారిపై అవాకులు చవాకులు పేలితే సహించబోమని కార్మిక వర్గం తగిన రీతిలో సమాధానం చెప్తుందని తెలియజేస్తున్నాము.

### వేలాది విద్యార్థుల భవిష్యత్తు వెలిగించిన

# బాబుఖాన్ ఇకలేరు..


ఏఎం న్యూస్ / హైదరాబాద్ :



హైదరాబాద్ జకాత్ అండ్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు గియాసుద్దీన్ బాబు ఖాన్ (GBK) మృతి సమాజానికి పెద్ద లోటు. వేలాది పేద విద్యార్థుల చదువులకు ఆర్థిక భరోసా కల్పించి, వారి భవిష్యత్తు నిర్మాణంలో కీలక పాత్ర పోషించారు. వికారాబాద్లోని హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్, FEED, GBKCT వంటి సంస్థల ద్వారా కులమత భేదాలు లేకుండా సేవలందించారు. ఒక దాత, మార్గదర్శి, మానవతావాదిగా ఆయన కృషి చిరస్మరణీయం. అలాంటి మహానుభావుడిని కోల్పోవడం బాధాకరం అని ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామీ -వైస్ ప్రెసిడెంట్ -జమాత్ ఇ ఇస్లామీ హింద్ టెమ్రీస్ కౌన్సిలర్ జాతీయ కార్మిక నేత ,పలువురు పేర్కొంటున్నారు.

## బైక్ ర్యాలీ విజయవంతం చెయ్యండి

ఏఎం న్యూస్ / హైదరాబాద్ :




ఈ నెల 30,31,HMS- రాష్ట్ర 26 వ ద్విపక్షికా మహాసభలు శ్రీరాంపూర్ మంచిర్యాల్ జిల్లాలో విజయవంతం చేయాలని కేంద్ర కమిటీ నాయకులు గోషిక అశోక్, ఖాజీ మహమ్మద్ ఇస్మాయిల్ నిజామి, కొమ్ము మదనయ్య ఆర్జీ-3 ఏరియా శాఖ ఉపాధ్యక్షుడు, కొరారు - హెచ్ఎంఎస్ సెంటినరీ కాలనీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సింగరేణి మైనర్ల కార్మిక వర్గం విజయవంతం చేయలని కోరారు. వారు మాట్లాడారు. కార్యదర్శి,బ్రాంచ్ సెక్రటరీ ALP మహేష్, పిట్ సెక్రటరీ - రాజ శేఖర్, అసిస్టెంట్ పిట్ సెక్రటరీ గోషిక శ్రీకాంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి, రంగు అంజి- షిఫ్ట్ సెక్రటరీ, రానా, షకీల్, పాల్గొన్నారు.

## గేట్ పరీక్షకు 28నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్,ఆగస్ట్25:** దేశంలోని ఐఐటీ-లు సహా పలు ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థల్లో ఎం.టెక్, పిహెచ్‌డి కోర్సుల్లో వచ్చే ఏడాది ప్రవేశాలకు నిర్వహించే గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్ 2026) పరీక్షకు సంబంధించినఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ల తేదీల్లో మార్పు చోటుచేసుకుంది. నోటిఫికేషన్‌లో పేర్కొన్న ప్రకారం సోమవారం ఆగస్టు 25నుంచి దరఖాస్తుల పక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా.. తాజా నిర్ణయం ప్రకారం ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించన్నట్లు- ఐఐటీ- గువాహటి ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ మేరకు బుక్‌లెట్‌లోనూ మార్పులు చేసింది. ఆలస్య రుసుంతో అక్టోబర్ 9 వరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపింది

## గెలుపు మాదే..

### మాగంటి సునీత నిర్వహించిన బూత్ స్థాయి కార్య క్రమంలో ఇంచార్జి సుధీర్ రెడ్డి..

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



యూసఫ్ గూడా డివిజన్ పరిధిలోని గణపతి కాంప్లెక్స్ వెనకాల సందులో ఉన్న జూబ్లిహిల్స్ నియోజక వర్గ భారతీయ రాష్ట్ర సమితి క్యాంపు కార్యాలయంలో జూబ్లీహిల్స్ శాసనసభ్యులు హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు స్వర్గీయ మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత గోపినాథ్ ఆధ్వర్యంలో రాబోయే ఉప ఎన్నిక సందర్భంగా బూత్ స్థాయి (వెంగల్‌రావు నగర్ డివిజన్) సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఎల్. బి. నగర్ శాసనసభ్యులు వెంగల్‌రావు నగర్ డివిజన్ ఇంచార్జ్ సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు వారిరువు వెంగల్‌రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య విజయ్ రావు సమక్షంలో సంబంధిత బూత్ స్థాయి నాయకులతో బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు . ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు (జూబ్లిహిల్స్) విష్ణు వర్ధన్ రెడ్డి పాల్గొని తన రాజకీయ అనుభవ విలువైన సలహాలు కార్య కర్తలు కి ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎల్‌బి నగర్ కార్పొరేటర్లుతో పాటు మాజీ కార్పొరేటర్లు వెంగల్‌రావు నగర్ డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ మాగంటి గోపినాథ్ జూబ్లిహిల్స్ నియోజకవర్గంలో చేసిన అబివృద్ధి ప్రజలు అందరుకి తెలుసని, గెలుపు మాదే అని ధీమా వ్యక్తం చేసారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరిన మహిళలు

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



రాబోయే రోజుల్లో జరిగే జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా పని చేస్తు వెంగల్ రావు నగర్ డివిజన్ కార్పొరేటర్ దేదీప్య రావు విజయ్ ముందుకు సాగుతున్నారు విషయానికి వస్తె జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడా డివిజన్ పరిధిలోని గణపతి కాంప్లెక్స్ వెనకాల సందులో ఉన్న బి ఆర్ ఎస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో వెంగల్ రావు డివిజన్ కార్పొరేటర్ దేదీప్యా రావు ఆధ్వర్యంలో ఈ కాంగ్రెస్ నుంచి 30మంది కి పైగా మహిళలు బి ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే ( జూబ్లిహిల్స్) దివంగత మాగంటి గోపినాథ్ సతీమణి మాగంటి సునీత సమక్షం లో బిఆర్ఎస్ పార్టీలో చేరారు . మాగంటి సునీత కాంగ్రెస్ పార్టీ లో చేరిన మహిళలు కి బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు ఈ కార్య క్రమానికి డివిజన్( వెంగల్ రావు నగర్)ఇంచార్జి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిగూడలో గణపతి విగ్రహాలను పంచిన బీజేపీ పార్టీ నాయకులు శాంతి కుమార్, వారి టీమ్

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :



భారతీయ జనతా పార్టీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు,జూబ్లీహిల్స్ ఇంచార్జ్ లంకాల దీపక్ రెడ్డి ఆదేశాలతో ఎల్లా రెడ్డి గూడా(జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోనీ), బస్తి నివాసులకు గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు భారతీయ జనతా పార్టీ నాయకులు శాంతి కుమార్, వారి టీమ్ . ఈ కార్య క్రమం లో కుమార్ ,గాంధీ, నరేందర్ యాదవ్( ఎల్ల రెడ్డి గూడా స్థానికులు),హరీష్ యాదవ్ ,హరి గౌడ్, శివ యాదవ్ పాల్గొన్నారు భారతీయ జనతా పార్టీ లోగో తో ఉన్న ప్యాక్ అందరినీ ఆకర్షించేలా ఉన్న గణపతి విగ్రహాలు ను తీసుకోవటానికి భక్తులు పోటీ పడ్డారు.

## ఉల్లి లారీ బోల్తా: ట్రాఫిక్ జామ్

**సంగారెడ్డి,ఆగస్ట్25:**
సంగారెడ్డి జిల్లా ఇస్నాపూర్ శివారులో ఉల్లిగడ్డ లోడుతో వెళ్తున్న లారీ బోల్తాపడింది. దీంతో ముంబై జాతీయ రహదారిపై ఆరు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి . ఆదివారం రాత్రి ఉల్లిలోడుతో వెళ్తున్న లారీ ఇస్నాపూర్ వద్ద అదుపుతప్పి నేషనల్ హైవేపై డివైడర్‌ను ఎక్కించడంతో బోల్తాపడింది. దీంతో లారీలోని ఉల్లి బస్తాలు రహదారిపై పడిపోయాయి. సోమవారం మధ్యాహ్నం అవుతున్నప్పటికీ లారీని అక్కడి నుంచి తీయలేదు. మరోవైపు రోడ్డు విస్తరణ పనులు జరుగుతుండటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాహనాలు నిదానంగా కదులుతుండటంతో ఓ అంబులెన్స్ ట్రాఫిక్‌లో చిక్కుకుపోయింది. వాహనదారులు, యువత కలిసి డివైడర్‌పై నుంచి అంబులెన్స్‌ను రోడ్డు దాటించడంతో అది వెళ్లిపోయింది.




## బ్రాహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం

యాదగిరిగుట్ట, ఆగష్టు 25 ఏఎం న్యూస్ :




రక్తదానం చాలా గొప్ప ప్రాణదానము రక్తం దొరకకపోతే ఒక జీవితమే సమాప్తి అయిపోతుందని మానవతా దృక్పథంతో అందరూ ముందుకు వచ్చి రక్తదానం చేయాలని యాదగిరిగుట్ట బ్రాహ్మ కుమారీస్ ఆధ్వర్యంలో నిర్వహించి నటువంటి రక్తదాన శిబిరం లో యాదగిరిగుట్ట పట్టణ వాసులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తదాన శిభీరాన్ని విజయవంతం చేసినందుకు చాలా సంతోషం గా ఉందని బ్రాహ్మకుమారీస్ తెలిపారు ప్రతి రోజుకు పన్నెండు వేల మందికి బ్లడ్ అవసరం అవుతుందని మూడు సెకండ్లకు ఒకసారి రక్తం దొరకక ఎంతో మంది అమాయక ప్రజలు చనిపోతున్నారని, ఈ విషయాన్నీ ప్రతి ఒక్కభారతీయ పౌరుడు ద్రుష్టి సరించాలని మూడు నెలలకు ఒకసారి పద్దెనిమిది సంవత్సరాల నుంచి అరవై సంవత్సరాల వయసు ఉన్న వ్యక్తులు ఎవరైనా రక్తదానం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఎం ఆర్ ఓ గణేష్ నాయక్, మునిసిపల్ కమీషనర్ లింగస్వామి, బ్రహ్మకుమారీస్ లక్ష్మీ వెంకట్ రెడ్డి, రాజ్యలక్ష్మి, బ్రహ్మకుమారి, నిర్వాహకులు నాగలక్ష్మి, జానకిరామ్,మల్లేశం, నరహరి,రామేశ్వర్,తదితరులు, పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా..

### - మర్రి పురు రవారెడ్డి

ఏ ఎం న్యూస్ / హైదరాబాద్ :



పార్టీ శ్రేణులకు అండగా ఉంటామని బిజెపి రాష్ట్ర యువ నాయకులు మర్రి పురవరెడ్డి అన్నారు. బన్సీలాల్ పేట్ డివిజన్ బిజెపి ప్రధాన కార్యదర్శి యం. నైనేష్ శ్రీకాంత్ తండ్రి యం. నరసింహాచారి గుండెపోటుతో మరణిం చిన విషయం తెలుసుకున్న రాష్ట్ర బిజెపి యువ నాయకులు మర్రి పురురవ రెడ్డి సోమవారం మృతుని ఇంటికి చేరుకొని, నరసింహా చారి పార్థివ దేహముపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. శ్రీకాంత్ ను ఓదార్చి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి ధైర్యం చెప్పారు. పార్టీ కార్యకర్తలకు నాయకులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## పాదయాత్ర నిర్వహించిన కె. ఉపేందర్ రెడ్డి

ఏ ఎం న్యూస్, జూబ్లిహిల్స్ :




ఓట్ చోరీ గద్ది చోడ్ పాదయాత్రకి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసుఫ్ గూడా డివిజన్ పరిధిలోని శ్రీ కృష్ణా నగర్ నుండి కృష్ణ కాంత్ పార్క్ వరకు పాదయాత్ర నిర్వహించారు కాంగ్రెస్ పార్టీ నాయకులు, జూబ్లిహిల్స్ నియోజక వర్గంలోని లోకల్ నివాసి కె,ఉపేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళా నాయకు రాళ్ళు పాల్గొన్నారు.

# ఉద్యోగాల పేరుతో కాంగ్రెస్ మోసం

### నిలదీస్తారనే భయంతో విద్యార్థుల అరెస్ట్
### సిఎం ఓయూ పర్యటనపై హరీశ్ రావు విమర్శలు

**హైదరాబాద్,ఆగస్ట్25:**



సీఎం రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ- పర్యటన నేపథ్యంలో విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలన్నారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని చెప్పారు ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరు. ఇనుప కంచెలు, బ్యారికెడ్లతో ప్రజా తిరుగుబాటును ఆపలేరు. పోలీసు బలం, బలగంతో విద్యార్థుల నిరసన జ్వాలలను చల్లార్చలేరు.ఉస్మానియా విద్యార్థి, నిరుద్యోగులు సింహాలై గర్జిస్తరు. ఉద్యోగాల పేరిట మీరు చేసిన మోసాన్ని ఎక్కడిక్కడ నిలదీస్తరు. మోసం చేసినందుకు ఉస్మానియా సాక్షిగా విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామని హరీశ్ రావు అన్నారు. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా రేవంత్ రెడ్డి చేసిందేముందన్నారు. జాబ్‌క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని మండిపడ్డారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉస్మానియా యూనివర్సిటీ-కి వస్తున్న సందర్భంగా విద్యార్థులను ముందస్తు అరెస్టులు చేయడం అప్రజాస్వామిక, పిరికిపంద చర్య అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఒక్క విద్యార్థి మీద పోలీసు లాఠీ పడినా తెలంగాణ సమాజం చూస్తూ ఊరుకోదని హెచ్చరిస్తున్నాం. ఇందుకేనా విద్యాశాఖను, హోం శాఖను మీ వద్ద పెట్టు-కున్నది. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నది. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా... ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్య పాలన అని చెప్పి, ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెచ్చిండు రేవంత్ రెడ్డి అని విమర్శించారు. కేసిఆర్ ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు ఇవ్వడం. కేసీఆర్ హయాంలో ఓయూలో శంకుస్థాపన చేసిన నిర్మాణాలను ప్రారంభించడం తప్ప 22 నెలలుగా నువ్వు చేసింది ఏముంది రేవంత్ రెడ్డి?. జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేసారు. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేసారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన చేసారు. 22నెలల్లో 10 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు- తప్పుడు ప్రచారం చేస్తున్నావు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని మండిపడ్డారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవు. గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు.

